ప్రచురణార్హ

మైన

అత్యున్నత న్యాయస్థానం

క్రిమినల్ అప్పీలు అధికారపరిధి

క్రిమినల్ అప్పీలు నంబరు **987/2009**

రవి ధింగ్రా ... అప్పీలుదారు(లు)

వర్సె సె

హర్యానా రాష్ట్రం .. ప్రతివాది(లు)

విత్(సహితంగా)

క్రిమినల్అప్పీల్ నంబరు **989-990/2009**

క్రిమినల్ అప్పీల్ నంబరు **986/2009**

క్రిమినల్ అప్పీల్ నంబరు **988/2009**

మరియు

క్రిమినల్ అప్పీల్ నంబరు 645/2023

(@ ప్రత్యేక అనుమతి దరఖాస్తు (క్రిమినల్)నంబరు 5296/2012)

తీర్పు

నాగరత్న, న్యాయమూర్తి.

1. క్రిమినల్ అప్పీల్ @ ఎస్ ఎల్ పి (క్రిమినల్)నంబరు 5296/2012 నందు అనుమతి మంజూరు చేయడ మైనది. అన్ని ఇతర కేసులలో ఇప్పటికే అనుమతి మంజూరు చేయబడింది.

2. భారతీయ శిక్షా స్మృతి, 1860 లోని విభాగములు 148, 149 మరియు 364 ఎ ('ఐపిసి', సంక్షిప్తంగా) అనుసరించి, పంజాబ్ మరియు హరియాన ఉన్నత న్యాయస్థానం తేది 13.02.2008 న ఇచ్చిన శిక్ష తీర్పును ఆక్షేపిస్తూ, ప్రస్తుత అప్పీళ్లను, శిక్షించిన ఐదుగురు నిందితులు దాఖలు చేశారు. కేసుల వివరాలు క్రింద తెలపడమైనది:

క్రిమినల్అప్పీళ్లు/ఎస్ ఎల్ పి నంబరు	**నిందితుడిపేరు**	**ఉపశమనం పొందిన ఖైదు కాలం**
క్రిమినల్ అప్పీల్ నంబరు	రామన్ గోస్వామి (మరణించాడు,	తేది31.01.2023 (మరణించి నప్పటినుండి) చెరసాల అదుపు

987/2009	నిందితుడు నంబరు 3)	ద్రువీకరణ పత్రం ప్రకారం 6 సంవత్సరాలు, 8 నెలలు మరియు 10 రోజులు అప్పీల్ తగ్గుతుంది.
క్రిమినల్ అప్పీల్ నంబరు 987/2009	రవి ధింగ్ర (నిందితుడు నంబరు 4)	7 సంవత్సరాలు, 10 నెలలు మరియు 13 రోజులు (31.01.2023 నాటి చెరసాల అదుపు ద్రువీకరణ పత్రం ప్రకారం 13.05.2009 నుండి బెయిల్‌పై)
క్రిమినల్ అప్పీల్ నంబరు 986/2009 మరియు 988/2009	లక్ష్మి నారయన్ (నిందితుడు నంబరు 5)	చెరసాల అదుపు ద్రువీకరణ పత్రం సమర్పించ బడలేదు
క్రిమినల్ అప్పీల్ నంబరు 987/2009	బల్జిత్ పహ్వా (నిందితుడు నంబరు 2)	7 సంవత్సరాలు, 8 నెలలు మరియు 2 రోజులు (31.01.2023 చెరసాల అదుపు ద్రువీకరణపత్రం ప్రకారం 13.05.2009 నుండి బెయిల్ పై)
ఎస్ ఎల్ పి (క్రిమినల్) నంబరు 5296/2012	పర్వేజ్ ఖాన్ (నిందితుడు నంబరు1)	3 సంవత్సరాలు, 7 నెలలుమరియు 2 రోజులు (31.01.2023 చెరసాల అదుపు ద్రువీకరణ పత్రం ప్రకారం 28.07.2012 నుండి బెయిల్ పై)

ఉత్తర్వు తేదీ 08.04.2019 ప్రకారం, రామన్ గోస్వామి మరణాన్నిపరిగణించి తను దరఖాస్తు చేయబడిన క్రిమినల్ అప్పీల్ నంబరు 987/2009 ను రద్దు చేయబడినది. దీని ప్రకారం, క్రిమినల్ అప్పీల్ నంబరు 987/2009 రవి ధింగ్రాకు సంబంధించి మాత్రమేనని పరిగణించ బడుతుంది. ఈ విషయాలన్నీ కలిసి విన్నవించబడ్డాయి మరియు ఈ ఉమ్మడి తీర్పు ద్వారా అవి పరిష్కరించ బడుతున్నాయి.

3. క్లుప్తంగా వాస్తవాలు, తేది 15.02.2000 నాటి ప్రధమ సమాచార పత్రం నంబరు 64 ప్రకారం, డా. హెచ్. కె. సోబతి మరియు శ్రీమతి ఇంద్ర సోబతి లకు 14 సంవత్సరాలు వయస్సువున్న కుమారుడు హర్ష్ (పిడబ్ల్యు-21) పై తేదీన సుమారుగా ఉదయం గంటలు 8.15 నిముషాలకు పాఠశాలకు వెళుతుండగా ఆరోపణలు పొందిన అప్పీలుదారులు అపహరించారని ఫిర్యాదు దారుడు డా.హెచ్.కె.సోబతి(పిడబ్ల్యు20) ఇచ్చిన ఫిర్యాదు మేరకు థానేసర్ పట్టణ పోలిసువారు ఫిర్యాదును నమోదు చేసినారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్, కేసు లోని వాస్తవాలను పరిగణించి కేసును ఐపీసీ నందు నిబంధన 364/34ల వ్యాఖ్యానాలతో ప్రధమ సమాచార పత్రం దాఖలు చేశారు. పిడబ్ల్యు-21 యొక్కనివేదిక ప్రకారం,అతని స్కూటర్‌పై వెనుక కూర్చొని ప్రయాణించమని సహనిందితుడు రవి ధింగ్రా అతన్ని బెదిరించాడు మరియు అతను నిరాకరించడంతో, అతన్ని బలవంతంగా కారులో ఉంచారు. భద్రత కోసం కేకలు వేయడంతో, ఏడ్చితే కత్తి మరియు పిస్టల్‌తో చంపేస్తానని బెదిరించారు. సంపన్నుడైన అతని తండ్రి రూ.50

లక్షల విమోచన క్రయధనాన్ని కూడా చెల్లించ గలడని వారు అతనికి చెప్పారు.

పీడబ్ల్యూ-21ను కురుక్షేత్రలోని సెక్టార్-13లోని ఇంటినంబరు 772లో ఉంచినట్లు దర్యాప్తులో తేలింది. శ్రీమతి కాంత గోయల్ (పిడబ్ల్యు-2), అతను చెప్పిన పాఠశాలకు సమీపంలో ఉన్న ఇంటి నంబరు 1653/13 నివాసి మరియు 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థి, మనీష్ (పిడబ్ల్యు-4) ఉదయం గంటలు 8:15 నిమిషములకు, మూగ బోయిన ముఖాలతో ఇద్దరు అబ్బాయిలు, నంబర్ ప్లేట్ లేని మారుతీ కారులో మరియు లేత రంగు కిటికీ గ్లాస్‌తో హర్షను ఎక్కించారని వారికి చెప్పారు. తరువాత, అదే రోజున, విమోచన డిమాండ్‌తో కూడిన కాల్‌లు అందాయి, దానిప్రకారం, విమోచన డిమాండ్‌తో పిడబ్ల్యు-20 సంబంధిత ప్రదేశానికి చేరుకున్నాడు. నిందితులు విమోచన క్రయధనాన్నిస్వీ కరించి, తన బిడ్డను విడుదల చేస్తారని అతను ఎదురు చూస్తున్న సమయంలో, పిడబ్ల్యు-21 హర్ష్ సోబ్తిని తేది 16.2.2000న సాయంత్రం 04:00 నుండి 04:30 గంటల మధ్య విడుదల చేసి, పిడబ్ల్యు-11 సూరజ్ బాన్ రేథి ఇంటి దగ్గర పడేశాడు. అతను తన తల్లికి ఫోన్ చేసాడు, ఆమె ఉదయం 5:30 గంటలకు తన ఇంటికి తీసుకెళ్లారు.

4. 09.03.2000, 12.03.2000, 13.03.2000 మరియు 14.03.2000 తేదీలలో పిడబ్ల్యు-2Oకి లేఖలు మరియు టెలిఫోన్ కాల్స్ సందేశాల ద్వారా విమోచన క్రయధనం సమకూర్చుటకు డిమండ్లు (హక్కుగా బావించి అడుగుట) మరియు విచారణలు చేయ

బడ్డాయి. తేది 15.03.2000 నాడు మధ్యాహ్నం 2:30 గంటలకు విమోచన క్రయధనానికి సంబంధించి మరొక సందేశం టెలిఫోన్ ద్వారా అందింది, అతను రూ.15 లక్షలు ఏర్పాటు చేయలేక, రూ.12లక్షలు ఏర్పాటు చేసినట్లు అప్పీలుదారులకు తెలియజేశాడు. ఈ సందేశాలలో వచ్చిన సూచనల మేరకు పీడబ్ల్యూ-20, పోలీసులకు సమాచారం అందించిన తర్వాత డబ్బు సంచితో రాత్రి 8:15 గంటలకు రైలు ఎక్కాడు. అంబాలాలో రైలు ఆగగానే కిందకు దిగాడు. అతను తిరిగి కురుక్షేత్రానికి వెళ్ళాడు, అక్కడ నుండి డబ్బు సంచితో తన ఇంటిని వదిలి కర్నల్‌కు రమ్మని అడిగాడు. పిడబ్ల్యు-20 సివిల్ దుస్తులతో ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లతో కలిసి తన కారులో వెళ్లాడు. వంతెన దగ్గర సంచిలో నగదు యిచ్చిన తర్వాత, ఇంజినీరింగ్ విద్యార్థి రవి దుహన్ (పిడబ్ల్యు-19) పేరిట నమోదు అయిన మొబైల్ ఫోన్ నుంచి కాల్ చేసినట్లు గుర్తించారు. తన స్నేహితులు, ఇక్కడ అప్పీల్ దారులు, అతని ఫోన్ ని అరువు తీసుకున్నారని వెల్లడించారు. తేది 03.04.2000న పట్టు బడిన నిందితుడు లక్ష్మీనారాయన్ తో సహా, 17.03.2000న, రవి ధింగ్రా, బలిజి పహ్వా, పర్వేజ్ ఖన్ మరియు రామన్ గోస్వామి అనే నలుగురు నిందితుల ఆచూకీ గురించి రహస్య సమాచారం అందడంతో పోలీసులు పట్టుకున్నారు. చీఫ్ జుడిషియల్ మాజిస్ట్రేట్, కురుక్షేత్ర, ఈ కేసును 06.06.2000న విచారణకోసం సెషన్ న్యాయస్థానంకు అప్పగించారు.

5. అదనపు సెషన్స్ న్యాయమూర్తి, ఫాస్ట్రాక్ న్యాయస్థానం, కురుక్షేత్ర, (సౌలభ్యం కొరకు 'విచారణ న్యాయస్థానం') ఐ పిసి నిబంధన 148 తో కలిపి చదివి నిబంధన

364, 364A, 342, 506 కింద నేరాల కమీషన్ కోసం నిందితులను విచారించారు. నిబంధన 164 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(న్యాయ విచారణ ప్రక్రియ స్మృతి) 1973 (ఇకపై 'సి అర్ పిసి', సంక్షిప్తంగా) మరియు 5 కేసు ప్రాపర్టితో సహా 27 మంది సాక్షుల నుమరియు 72 సాక్షాధారా పత్రములు ప్రాసిక్యూషన్ సమర్పించింది. అప్పీలు దారుల వైపు నుండి, 13 సాక్షాధారా పత్రములు సమర్పించారు. విచారణ న్యాయస్థానం' సిఆర్ పిసి నిబంధన 313 కింద అప్పీలు దారులు – నిందితుల వాంగ్మూలాలను రికార్డు చేసింది.

6. అప్పీలు దారులు తమను తప్పుగా ఇరికించారని మరియు పట్టుబడిన తర్వాత అక్రమ నిర్బంధంలో ఉంచ బడ్డారని పేర్కొన్నారు. వారి చిత్రాలు స్థానిక మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారంచేయబడిన తర్వాత మరియు ప్రాసిక్యూషన్ సాక్షులను ఎదుర్కొన్న తర్వాత వారిని న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు వారు వాదించారు. ఇంకా, తేది 18.03.2000న న్యాయస్థానం ముందు హాజరు పరిచేముందు వారిని హింసించారని మనవి చేశారు. తేది 20.03.2000న ఇన్వెస్టిగేటింగ్ అధికారి తయారు చేసిన నివేదికలపై బలవంతంగా సంతకం చేశారని కూడా వారు పేర్కొన్నారు.

7. విచారణ న్యాయస్థానం పైన పేర్కొన్న నివేదికలను మరియు ముద్రిత సమాచారంలో ఉన్న ఇతర సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకొని, అప్పీలుదారులు సమిష్టి ధ్యేయం కొరకు చట్ట విరుద్ధమైన సమావేశాన్ని ఏర్పరుచుకొని, అతని తండ్రిని రూ.15 లక్షల విమోచన క్రయధనం మొత్తాన్ని చెల్లించమని ఒత్తిడి చేయడానికి పిడబ్ల్యు-21ని కిడ్నాప్ చేశారు. విమోచన క్రయధనం

చెల్లించమని పిడబ్ల్యు-20ని బలవంతం చేసినందుకు పిడబ్ల్యు-21 నిర్బంధించి మరియు అతనికి మరణానికి కారణమయ్యే బెదిరింపులను అప్పీలుదారులు ఉపయోగించుకున్నారని విచారణ న్యాయస్థానం నిర్ధారించింది.

విచారణన్యాయస్థానం పిడబ్ల్యు-21 యొక్క నివేదికను నమ్మక పోవటానికి ఎటువంటి కారణం కనుగొనలేదు.

ఈ విధంగా, ఐపిసిలోని నిబంధన 149 తో కలిపి నిబంధన 148 మరియు 364ఏ కింద శిక్షార్హమైన నేరాల కమిషన్‌కు అప్పీలుదారులు దోషులుగా నిర్ధారించ బడ్డారు. తమకు ముసలి తల్లిదండ్రులు ఉన్నారని, వారిని చూసుకోవడానికి మరెవరూలేరనే కారణంతో అప్పీలుదారులు శిక్షలో సడలింపు కోసం ప్రార్థించారు. విచారణ న్యాయస్థానం విచారణను ముగించి తేది 29.05.2003న తీర్పును వెలువరించింది. విచారణ న్యాయస్థానం నిందితులు-అప్పీలుదారులకు ఐపిసి నిబంధన 148 కింద మూడు సంవత్సరాల కఠినకారాగార శిక్ష, జీవిత ఖైదు మరియు నిబంధన 364ఎ ప్రకారం ఒక్కొక్కరికి రూ.2000/- జరిమానాను నిబంధన 149 ఐపిసి తోకలిపి. విచారణ న్యాయస్థానం, విచారణ సమయంలో ఉన్న నిర్బంధ కాలాన్ని తీసి వేయబడుతుందని మరియు రెండు శిక్షలు ఏకకాలంలో అమలు అవుతాయని స్పష్టం చేసింది.

8. అప్పీలు దారులు పంజాబ్ మరియు హర్యానా ఉన్నత న్యాయస్థానంలో నేరారోపణ మరియు శిక్ష యొక్క ఉత్తర్వుపై అప్పీలు వేసారు. ఐపిసి నిబంధన 364ఎ ప్రకారం విమోచనక్రయధనం కోసం కిడ్నాప్ చేసిన నేరంతో అప్పీళ్లను గుర్తించి, వాటిని నేరారోపణ మీద విశ్వసనీయమైన ఆధారాలు ఉన్నాయా అనే ప్రశ్నను ఉన్నత న్యాయస్థానం పరిగణించింది. ఉన్నత న్యాయస్థానం పిడబ్లు్య-21 యొక్క నివేదిక కీలక మైనదిగా పేర్కొంది మరియు దానిపై ఆధారపడటం ద్వారా, ఐపిసి లోని నిబంధన 364ఎ లోని అన్నిఅంశాలు సంతృప్తి చెందాయని పేర్కొంది.

ప్రాసిక్యూషన్ కేసులో మెటీరియల్ వైవిధ్యం ఉందన్న దరఖాస్తును ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది మరియు ప్రాసిక్యూషన్ సాక్షుల సంస్కరణల వాస్తవికతపై సందేహం కలిగించడానికి ఎటువంటి కారణంలేదని పేర్కొంది. పిడబ్లు్య-21కి సంబంధించి, ఉన్నత న్యాయస్థానం అతను "ఒక బాల్య సాక్షి, కానీ అతను సుదీర్ఘమైన మరియు శోధించే క్రాస్ ఎగ్జామినేషన్‌ను ఎదుర్కొన్నాడు" మరియు అతని సంస్కరణలో ఎటువంటి వైరుధ్యంలేదని వ్యాఖ్యానించింది. పిడబ్లు్య-20 యొక్క వైఖరిలోని వైరుధ్యాలకు సంబంధించిన వాదనను తిరస్కరించింది, "దర్యాప్తులో వైరుధ్యం అనేది నమ్మదగిన సాక్షి యొక్క వాంగ్మూలాన్ని తిరస్కరించడానికి కారణం కాదు" అని ప్రకటించింది. అంతే కాకుండా, పిడబ్లు్య-20 మరియు పిడబ్లు్య-21 యొక్క సాక్ష్యం ద్వారా,"నేరంతో నిందితుల సంబంధం సహేతుకమైన సందేహం లేకుండా స్థిరపడింది" అని ఉన్నత న్యాయస్థానం నిర్ధారించింది.

9. ఐపిసి లోని నిబంధన 363 లేదా 365 కింద లేదా నిబంధన 506 ఐపిసి ప్రకారం, సుదీర్ఘ కాలం కారణంగా కనీసం యావజ్జీవ కారాగార శిక్షను అందించని నేరానికి శిక్షను సవరించాలన్న అప్పీలుదారుల విజ్ఞప్తిని ఉత్తమ న్యాయస్థానం తిరస్కరించింది. ఏడేళ్లకు పైగా సుదీర్ఘ నిర్బంధం కారణంగా కనీస జీవితఖైదు విధించలేదు.

ఉన్నత న్యాయస్థానం తీర్పు మరియు శిక్షతో బాధపడుతూ, నిందితులు తమ సంబంధిత ప్రత్యేకమైన అనుమతి దరఖాస్తులను దాఖలు చేయడం ద్వారా ఈ న్యాయస్థానంను ఆశ్రయించారు, అందులో అనుమతి మంజూరు చేయబడింది మరియు ఇప్పుడు క్రిమినల్ అప్పీళ్లుగా పరిగణించ బడుతున్నాయి.

11.05.2009న, అప్పీలుదారులు ఏడు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించారని మరియు అవసరమైన షరతులతో కూడిన విచారణ న్యాయస్థానం సంతృప్తిపై బెయిల్ మంజూరు చేయవచ్చని ఈ న్యాయస్థానం పేర్కొంది. ప్రత్యేకమైన అనుమతి దరఖాస్తులను అప్పీల్ చేయడానికి అనుమతిని కూడా మంజూరు చేసింది మరియు విషయాలను అంగీకరించింది.

10. ఈ న్యాయస్థానం ముందుఅప్పీలుదారులు-నిందితులు, ఇక్కడ అప్పీలుదారులు హర్ష్ సోబ్తి, పిడబ్ల్యు21ని కిడ్నాప్ చేసినవ్యక్తులే అనే విషయంపై తీవ్ర సందేహం ఉందని పేర్కున్నారు, అయితే దిగువ న్యాయస్థానంలు పిడబ్ల్యు21 యొక్క సాక్ష్యాన్ని విశ్వసించడానికి కారణాలను

కనుగొన్నాయి. అందువల్ల, దర్యాప్తు గురించి ప్రశ్నలను లేవనెత్తడం ద్వారా నిర్దోషిగా వినిపించబడిన వాదనలను అంగీకరించ కుండా, అప్పీలుదారులు తమ ఖైదు కాలం గురించి న్యాయ పరమైన నోటీసులు తీసుకోవచ్చని మరియు ఐపిసి యొక్క నిబంధన 364ఎ కింద వారి నేరారోపణను ఐపిసి యొక్కనిబంధన 363 కింద నేరారోపణగా మార్చాలని కోరారు.

అత్యున్నత న్యాయస్థానం, న్యాయ సేవా కమిటి నియమించిన అప్పీలు దారు తరపున హాజరైన న్యాయవాది శ్రీ గౌరవ్ అగర్వాల్, ఈ కేసులో ఐపిసి నిబంధన 364ఎ యొక్క ముఖ్యమైన అంశాలు నిరూపించ బడలేదని వాదించడానికి, ***ఎస్కెఅహ్మద్ వర్స్ స్ స్టేట్ ఆఫ్ తెలంగాణ, (2021) 9 ఎస్ సిసి 59 (“ఎస్ కె అహ్మద్”)*** పై ఆధారపడ్డారు. 15.04.2002న న్యాయస్థానం ముందు పిడబ్ల్యు 21 ఇచ్చిన వాంగ్మూలం 15.02.2000న పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో గణనీయమైన అభివ్రుద్ది ఉందన్న వాస్తవాన్నిసెషన్స్ న్యాయస్థానం మరియు ఉన్నత న్యాయస్థానం విస్మరించాయని అతని వాదనలోని ముఖ్యాంశం. అందువల్ల, ప్రాణాపాయం లేదా గాయపరిచేముప్పు నిరూపించబడ లేదు. మరణానికి లేదా గాయానికి కారణం పోలీసుల నుండి వెలువడినందున విమోచన క్రయధనం కోసం వత్తిడి చేయడం నిరూపించ బడలేదని కూడా అతను సమర్పించాడు. పిడబ్ల్యు12 సాక్షం ప్రతికూలంగా మారిందని మరియు పిడబ్ల్యు13 ఒక అవకాశ-సాక్షి మాత్రమేనని అతను సమర్పించాడు. అందువల్ల, అప్పీలుదారులను నిర్దోషిగా విడుదల చేయడం సాధ్యంకాకపోయినా, వారికి విధించిన శిక్షలను సవరించడం ద్వారా అప్పీలు చేసిన తీర్పులు జోక్యం చేసుకోవచ్చు మరియు

అప్పీలుదారులకు ఉపశమనం పొందవచ్చు.

మరోవైపు, ప్రతివాది రాష్ట్రానికి చెందిన ఎఎజి శ్రీ రాకేష్ ముద్గల్ న్యాయస్థానం తీర్పును సమర్థించారు మరియు ఈ అప్పీళ్లలో ఎటువంటి యోగ్యత లేదని మరియు వాటిని తిరస్కరించబడవచ్చని వాదించారు. అలాగే, ఇక్కడ అప్పీలు దారులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం తన తీర్పులోని కారణాలతో తోసిపుచ్చడంలో సమర్థించ బడిందని మనవి చేసాడు.

11. రికార్డ్‌లో ఉన్న వాస్తవాలు మరియు కక్షిదారుల వివరణల దృష్ట్యా, ఈ అప్పీల్ లోని వాస్తవాలకు మరియు ఐపిసి యొక్క నిబంధన 364ఎ కింద నేరాన్ని ఆకర్షిస్తుందా లేదా అనే దానికి సమాధానమిస్తే, పరిగణించవలసిన అంశాన్ని పరిమితం చేయడం సముచితమని మేము భావిస్తున్నాము. సమాధానం ప్రతికూలమైతే, ఐపిసి యొక్క నిబంధన 363 ప్రకారం శిక్షను మార్చడం న్యాయమైనది మరియు సరైనది.

విషయాలన్ని దృష్టిలో ఉంచుకోవడానికి, నిబంధన 361ని నిబంధనలను 363, 364 మరియు 364ఎ తో పోల్చాలి. పేర్కొన్న నిబంధనలు క్రింది విధంగా చదవబడ్డాయి:

నిబంధన 361: చట్టబద్ధమైన సంరక్షకత్వం నుండి కిడ్నాప్. అటువంటి సంరక్షకుని సమ్మతి లేకుండా, అటువంటి మైనర్ లేదా చెడుమనస్సు

ఉన్న వ్యక్తి యొక్క చట్టబద్ధమైన సంరక్షకుని నుండి దూరంగా ఉన్న మగ, లేదా పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పురుషుడు, లేదా అస్పష్టమైన మనస్సు ఉన్న వ్యక్తి ఎవరైనా ఉంటే, పదహారు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని ఎవరైనా తీసుకున్నా లేదా ప్రలోభ పెట్టినా, చట్ట బద్ధమైన సంరక్షకత్వం నుండి అటువంటి మైనర్ లేదా వ్యక్తిని కిడ్నాప్ చెస్తారని చెప్పబడింది.

వివరణ:- ఈ విభాగంలోని "చట్టబద్ధమైన సంరక్షకుడు" అనే పదాలు అటువంటి మైనర్ లేదా ఇతర వ్యక్తి యొక్క సంరక్షణ లేదా సంరక్షణను చట్టబద్ధంగా అప్పగించిన వ్యక్తిని కలిగి ఉంటాయి.

మినహాయింపు:- ఈ నిబంధన ఏవ్యక్తి యొక్క చర్యకు విస్తరించదు. మంచి విశ్వాసం తనను తాను చట్ట విరుద్ధమైన బిడ్డకు తండ్రి అని నమ్ముతాడు, లేదా అనైతిక లేదా చట్టవిరుద్ధమైన ప్రయోజనం కోసం అలాంటి చర్యకు పాల్పడితే తప్ప, అలాంటి బిడ్డ యొక్క చట్ట బద్ధమైన కస్టడీకి తాను అర్హుడని మంచి విశ్వాసంతో విశ్వసిస్తాడు.

X X X

నిబంధన 363: కిడ్నాప్ చేసినందుకుశిక్ష.

భారతదేశం నుండి లేదా చట్ట బద్ధమైన సంరక్షకత్వం నుండి ఎవరైనా వ్యక్తిని కిడ్నాప్ చేసినా, ఏడేళ్ల వరకు పొడిగించబడే ఒక వివరణతో కూడిన జైలు శిక్ష విధించ బడుతుంది మరియు జరిమానా కూడా విధించ బడుతుంది.

నిబంధన 364. హత్యచేయడానికి కిడ్నాప్ చేయడం లేదా అపహరించడం. ఎవరైనా వ్యక్తిని కిడ్నాప్ చేసి అపహరించినా, అలాంటి వ్యక్తి హత్య చేయబడవచ్చు లేదా హత్య చేయబడే ప్రమాదంలో ఉంచ బడవచ్చు, జీవిత ఖైదు లేదా పదేళ్ల వరకు పొడిగించే చెరసాల శిక్ష విధించ బడుతుంది మరియు జరిమానా కూడా విధించ బడుతుంది.

నిబంధన 364A. విమోచన క్రయధనం కోసం కిడ్నాప్ చేయడం మొదలైనవి. ఎవరైనా ఒక వ్యక్తిని కిడ్నాప్ చేసినా లేదా అపహరించినా, అలాంటి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత ఒక వ్యక్తిని నిర్బంధంలో ఉంచి, అలాంటి వ్యక్తికి మరణం లేదా గాయం చేస్తానని బెదిరించడం లేదా అతని ప్రవర్తన ద్వారా అలాంటి వ్యక్తిని చంపవచ్చు లేదా గాయపరచవచ్చు అనే సహేతుకమైన భయాన్ని కలిగిస్తుంది. లేదా విమోచన క్రయధనం లేదా విమోచన క్రయధనం చెల్లించడానికి లేదా ఏదైనా చర్యను చేయమని లేదా చేయకుండా ఉండమని లేదా ఏదైనా విదేశీ రాష్ట్రాన్ని లేదా అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థను లేదా మరే ఇతర వ్యక్తిని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి గాయం లేదా మరణాన్ని కలిగించవచ్చు, మరియు జరిమానా కూడా విధిస్తారు."

12. ఐపిసిలోని నిబంధన 363 కిడ్నాప్ చర్యను శిక్షిస్తుందని మరియు నిబంధన 364 ఒక

వ్యక్తిని హత్య చేయడానికి అతన్ని అపహరించడం లేదా అపహరించడం వంటి నేరాన్ని శిక్షిస్తుందని మేము గమనించాము. విమోచన క్రయధనం కోసం ఒత్తిడి చేయడానికి, బలవంతపు హింస లేదా గణనీయమైన బెదిరింపుల ఉదాహరణను చేర్చడం ద్వారా నిబంధన 364ఎ నేరం యొక్క తీవ్రతను మరింత పెంచుతుంది. దీని ప్రకారం, మూడు నేరాలకు గరిష్టంగా ఏడు సంవత్సరాల చెరసాల శిక్ష; పదేళ్ల చెరసాల శిక్ష మరియు జీవితకాలం లేదా మరణానికి వరుసగా చెరసాల శిక్ష

కిడ్నాప్ ను ఖండించ దగిన చర్యగా మరియు నేరంగా పరిగణించే సమయంలో, పార్లమెంటు యొక్క సూక్ష్మమైన శ్రేణీకృత విధానాన్ని జాగ్రత్తగా అర్థంచేసుకోవాలి. నేరం యొక్క వివిధ అంశాలు మరియు శిక్ష యొక్క కఠినతలను వివరించే ముందు మరియు ఆక్షేపించబడ్డ తీర్పులను అంచనా వేసేముందు, ***లోహిత్ కౌషల్ వర్స్ హరియాన రాష్ట్రం, (2009) 17 ఎస్ సిసి 106***, లో ఈ న్యాయస్థానం యొక్క పరిశీలనలను పునరుద్ఘాటించడం సముచితమని మేము భావిస్తున్నాము, దీనిలో ఈ న్యాయస్థానం ఈ క్రింది విధంగా గమనించింది:

> "15. ... నిబంధన 364ఎ ఐపిసి కింద అర్థం చేసుకున్న విధంగా కిడ్నాప్ చేయడం నిజంగా ఖండించ దగిన నేరం మరియు నిస్సహాయ పిల్లవాడిని విమోచన కోసం కిడ్నాప్ చేసినప్పుడు మరియు అదికూడా దగ్గరి బంధువుల ద్వారా, ఆ సంఘటన మరింత ఆమోద యోగ్యం కాదు. నేరం యొక్క గాంభీర్యం మరియు అది న్యాయస్థానం యొక్క మనస్సులో సృష్టించే అసహ్యత, అయితే, అటువంటి కేసులలో

నిందితుడి యొక్క న్యాయమైన విచారణకు వ్యతిరేకంగా పోరాడే కారకాలు. అందువల్ల, సాక్ష్యాధారాలను మూల్యాంకనం చేస్తున్నప్పుడు నిష్పాక్షికత మరియు న్యాయపరమైన పరిశీలనల ద్వారా కాకుండా న్యాయస్థానం తన తీర్పులలో మానసిక భావముపై ప్రభావంచూపే అవకాశం లేకుండా జాగ్రత్త వహించాలి."

13. ఈ న్యాయస్థానం, ముఖ్యంగా ***అనిల్ వర్సెస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ డామన్ మరియు డయ్యూ, (2006) 13 ఎస్ సిసి 36 ("అనిల్"), విశ్వనాథ్ గుప్తా వర్సెస్ ఉత్తరాంచల్ రాష్ట్రం (2007) 11 ఎస్ సిసి 633 ("విశ్వనాథ్ గుప్తా") మరియు విక్రమ్ సింగ్ వర్సె స్ యూనియన్ ఆఫ్ ఇండియా, (2015) 9 ఎస్ సిసి 502 ("విక్రమ్ సింగ్")***లో కింది పద్ధతిలో ఐపిసి యొక్క ఎ కింద నేరాన్ని నిర్ధారించడానికి అవసరమైన అంశాలను స్పష్టం చేసింది:

ఎ) ***అనిల్*** కేసులో, ఎటువంటి అభియోగాలు మోపబడని నేరానికి నిందితుడు దోషిగా నిర్ధారించబడిన కేసులకు సంబంధించి సంబంధిత పరిశీలనలు చేయబడ్డాయి. చెప్పబడిన కేసులో, ఐపిసి లోని నిబంధన 34 తో పాటుగా నిబంధన 364 ఎ కింద అభియోగాలు మోపబడినప్పుడు, ఐపిసి లోని నిబంధన 364 ఎ కింద అప్పీలు దారు దోషిగా నిర్ధారించ బడ వచ్చా అనేది ప్రశ్న. అత్యున్నత న్యాయస్థానం యొక్క తీర్పు నుండి తీసి వేయదగిన సంబంధిత భాగాలు క్రింది విధంగా ఉన్నాయి:

"54. పైన పేర్కొన్న తీర్పుల నుండి తొలగించ బడే చట్టంయొక్క ప్రతిపాదనలు:

(ఐ) అభియోగాలను తప్పుగా చేర్చినందుకు అప్పీలుదారు ఎటువంటి పక్షపాతానికి గురికాకూడదు.

(ఐఐ) తక్కువ నేరానికి శిక్ష అనుమతించ బడుతుంది.

(ఐఐఐ) ఇది న్యాయపరమైన వైఫల్యానికి దారి తీయకూడదు.

(ఐవి) గణనీయమైన సమ్మతి ఉన్నట్లయితే, తప్పుగా చేర్చిన నిందారోపణలు ప్రాణాంతకం కాకపోవచ్చు మరియు అలాంటి ఏర్పర్చిన తప్పు నిందారోపణలనుండి తప్పక ఉత్పన్నమై ఉండాలి.

55. నిబంధన 364 మరియు 364-ఎ కింద నేరం చేయడానికి సంబంధించిన అంశాలు భిన్నంగా ఉంటాయి. నిబంధన 364 కింద నేరం చేసినందుకు శిక్షను పొందడం కోసం, అతను హత్య చేయబడవచ్చు లేదా హత్యగా ప్రమాదంలో పడేలా అపహరించే ఉద్దేశ్యం శిక్షాస్మృతిలోని నిబంధన 364 యొక్క అవసరాలను సంతృప్తి పరుస్తుంది . అటువంటి కిడ్నాప్ లేదా ప్రేరేపణ మాత్రమే జరిగిందని నిరూపించాల్సిన అవసరం ఉంది, కానీ నిందితుడు అలాంటి వ్యక్తిని చంపేస్తానని లేదా బాధపెడతానని బెదిరించాడని లేదా అతని ప్రవర్తన ద్వారా అలాంటి వ్యక్తికి మరణశిక్ష విధించబడవచ్చు లేదా గాయపడవచ్చు లేదా ప్రభుత్వాన్ని లేదా ఏదైనా విదేశీ రాష్ట్రాన్ని లేదా అంతర్జాతీయ

అంతర్-ప్రభుత్వ సంస్థను లేదా ఏదైనా ఇతర వ్యక్తిని ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని లేదా విమోచన క్రయధనం చెల్లించమని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి గాయం లేదా మరణాన్ని కలిగిస్తుంది.

56. అందువల్ల, శిక్షాస్మృతిలోని నిబంధన 364-ఎ కింద ఊహించిన నేరం యొక్క వివరణకు సమాధానమిచ్చే అభియోగాన్ని రూపొందించడం విధ్వాంసుడైన సెషన్స్ న్యాయమూర్తి, డామన్, పై విధిగా ఉంది. విమోచన క్రయధనం కోసం కిడ్నాప్ చేయడం నిజమే కావచ్చు, అయితే అభియోగాన్ని రూపొందించేటప్పుడు అప్పీలుదారుకు కూడా అదే ఉంచాలి. ఏదైనా అభియోగాన్ని రూపొందించేటప్పుడు అధిక నేరానికి సంబంధించిన మూలాంశము అతనిపై ఉంచ బడనందున అప్పీలుదారుకు పక్షపాతం స్పష్టంగా కనిపిస్తుంది.

బి) **విశ్వనాథ్ గుప్తా**లో, ఈ క్రింది విధంగా గమనించ బడింది:

"8. నిబంధన 364 ఎ ప్రకారం, ఎవరైనా కిడ్నాప్ చేసిన వ్యక్తిని అపహరించి, నిర్బంధంలో ఉంచి, అలాంటి వ్యక్తికి మరణం లేదా గాయం చేస్తానని బెదిరిస్తాడు మరియు అతని ప్రవర్తన ద్వారా అటువంటి వ్యక్తికి మరణానికి గురి చేయవచ్చు లేదా గాయ పడవచ్చు మరియు విమోచనక్రయధనం కొరకు వ్యక్తి మరణిస్తే, నిందితుడికి మరణశిక్ష లేదా

జీవిత ఖైదు విధించవచ్చు మరియు జరిమానా కూడా చెల్లించవలసి ఉంటుంది.

9. నిబంధన 364 ఎ లోని ముఖ్యమైన అంశం ఏమిటంటే, అపహరణ లేదా కిడ్నాప్.న్ ఆ తర్వాత, కిడ్నాప్ చేయబడిన/అపహరించిన వారికి ముప్పు, విమోచనక్రయధనం కోసం ఒత్తిడి నెరవేరక పోతే, బాధితుడు మరణ శిక్ష విధించ బడతాడు మరియు సంఘటనలో మరణానికి కారణమైనది, నిబంధన 364 ఎ యొక్క నేరం పూర్తయింది. ఈ విభాగంలో మూడు దశలు ఉన్నాయి, ఒకటి కిడ్నాప్ లేదా అపహరణ, రెండవది డబ్బు డిమాండ్‌తో కలిసి మరణ బెదిరింపు మరియు చివరగా డిమాండ్‌ను తీర్చనప్పుడు, ఆపై మరణానికి కారణ మవుతుంది. మూడు మూలాంశాలు అందు బాటులో ఉన్నట్లయితే, అది శిక్షాస్మృతిలోని నిబంధన 364 ఎ ప్రకారం నేరం అవుతుంది. ఈ మూడు మూలాంశంలో ఏదైనా ఒక ప్రదేశంలో లేదా వేర్వేరు ప్రదేశాలలో జరగవచ్చు.

సి) **విక్రమ్సింగ్** కేసులో, ఈ క్రింది విధంగా గమనించబడింది:

"**25**. ... నిబంధన 364 ఎ ఐపిసి మూడు విభిన్న భాగాలను కలిగి ఉంది. అవి: (ఐ) సంబంధిత వ్యక్తి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత బాధితుడిని అపహరించడం లేదా నిర్బంధంలో ఉంచడం; (ఐఐ) మరణానికి కారణమవుతుందని బెదిరించడం లేదా గాయపరచడం లేదా

మరణం యొక్క భయాన్ని కలిగించడం లేదా బాధించడం లేదా వాస్తవానికి బాధించడం లేదా మరణాన్ని కలిగించడం; మరియు (ఐఐఐ) కిడ్నాప్, అపహరణ లేదా నిర్బంధం మరియు మరణం లేదా గాయపరిచే బెదిరింపులు, అలాంటి మరణానికి భయపడి లేదా అసలు మరణం లేదా గాయం సంబంధిత వ్యక్తిని లేదా మరొకరిని ఏదైనా చేయమని బలవంతం చేయడానికి లేదా ఏదైనా చేయకుండా లేదా చెల్లించకుండా ఉండటానికి లేదా చెల్లించడానికి కారణం. ఈ మూలాంశాలు, మా అభిప్రాయం ప్రకారం, నిబంధన 383 ఐపిసి ప్రకారం దోపిడీ నేరానికి భిన్నంగా ఉంటాయి. ఇప్పటికే ఉన్న చట్ట పరమైన ఫ్రేమ్‌వర్క్‌లోని లోపాన్ని లా కమిషన్ గుర్తించింది మరియు పైన పేర్కొన్న మూలాంశాలను కలిగి ఉన్న విమోచన పరిస్థితులను కవర్ చేయడానికి నిబంధన 364 ఎ ఐపిసి రూపంలో ఒక ప్రత్యేక నిబంధనను ప్రతిపాదించింది.

అటువంటి కిడ్నాప్ లేదా ప్రేరేపణ జరిగినట్లు మాత్రమే కాకుండా, ఆ తర్వాత, నిందితుడు అలాంటి వ్యక్తిని చంపేస్తానని లేదా బాధపెడతానని బెదిరించాడని లేదా అతని ప్రవర్తన ద్వారా అలాంటి వ్యక్తికి మరణశిక్ష విధించ బడుతుందా లేదా గాయపడవచ్చు అనే సహేతుకమైన భయాన్ని కలిగించిందని నిరూపించాల్సిన అవసరం ఉంది. లేదా ప్రభుత్వం లేదా ఏదైనా విదేశీ రాష్ట్రం లేదా అంతర్జాతీయ, అంతర్-ప్రభుత్వ సంస్థ లేదా ఏదైనా ఇతర వ్యక్తిని ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని లేదా విమోచన క్రయధనం చెల్లించమని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి హాని లేదా మరణాన్ని కలిగించవచ్చు. ప్రభుత్వం లేదా ఏదైనా విదేశీ

ప్రభుత్వం లేదా రాష్ట్రం లేదా అంతర్జాతీయ, అంతర్-ప్రభుత్వ సంస్థ లేదా ఎవరైనా ఏదైనా చర్య చేయమని లేదా చేయకుండా ఉండమని లేదా విమోచన క్రయధనం చెల్లించమని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి హాని లేదా మరణాన్ని కలిగించవచ్చు.

14. ఇటీవల, **ఎస్ కె అహ్మద్** కేసులోని ఈ న్యాయస్థానం ఐపిసి యొక్క నిబంధన 364 ఎ మూడు దశలు లేదా భాగాలను కలిగి ఉందని నొక్కిచెప్పింది. అవి:

ఐ. ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయడం లేదా అపహరించడం మరియు వారిని నిర్బంధంలో ఉంచడం;

ఐఐ. విమోచనక్రయధనం చెల్లించాలనే డిమాండ్‌తో మరణానికి లేదా గాయానికి కారణమయ్యే బెదిరింపు మరియు కిడ్నాప్, అపహరణ లేదా నిర్బంధాన్ని ఉపయోగించడం; మరియు

ఐఐఐ. డిమాండ్ నెరవేరనప్పుడు, మరణానికి కారణం అవుతుంది.

పేర్కొన్నతీర్పు యొక్క సంబంధిత భాగాలు ఈ క్రింది విధంగా సంగ్రహించ బడ్డాయి:

> "**12**. నేరం కోసం నిబంధనలో ఏయే అంశాలు ఆలోచిస్తున్నాయో తెలుసు కోవడానికి మేము ఇప్పుడు నిబంధన 364 ఎని పరిశీలించవచ్చు. మేము నిబంధన 364-ఎ ని సులభమైన పదాలతో చేసినప్పుడు కింది అర్థాన్ని విడదీస్తుంది:

(ఐ)“ఎవరైనా వ్యక్తిని కిడ్నాప్ చేసినా లేదా అపహరించినా లేదా అలాంటి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత ఒక వ్యక్తిని నిర్బంధంలో ఉంచినా”

(ఐఐ)“మరియు అలాంటి వ్యక్తికి మరణాన్ని లేదా గాయాన్ని చేస్తానని బెదిరించడం లేదా అతని ప్రవర్తన ద్వారా అలాంటి వ్యక్తికి మరణశిక్ష విధించబడవచ్చు లేదా గాయపడవచ్చు అనే సహేతుకమైన భయాన్ని కలిగిస్తుంది,

(ఐఐఐ) లేదా ప్రభుత్వాన్ని లేదా ఏదైనా విదేశీ రాష్ట్రాన్ని లేదా అంతర్జాతీయ అంతర్-ప్రభుత్వ సంస్థ లేదా ఏదైనా ఇతర వ్యక్తి ఏదైనా చర్యను చేయడం లేదా చేయకుండా ఉండడం లేదా విమోచనక్రయధనం చెల్లించడాన్ని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి గాయంలేదా మరణాన్నికలిగించడం”

(ఐవి) "మరణంతో శిక్షించ బడాలి, లేదా జీవితాంతం జైలు శిక్ష విధించ బడుతుంది మరియు జరిమానా కూడా విధించ బడుతుంది."

నిబంధన 364-ఎలో చేర్చ బడిన మొదటి ముఖ్యమైన పరిస్థితి "ఎవరైనా వ్యక్తిని కిడ్నాప్ చేసినా లేదా అపహరించినా లేదా అటువంటి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత నిర్బంధంలో ఉంచిన వ్యక్తి". రెండవ పరిస్థితి "మరియు" సంయోగంతో ప్రారంభమవుతుంది. రెండవ షరతు కూడా రెండు భాగాలను కలిగి ఉంటుంది అంటే

(ఎ) అటువంటి వ్యక్తికి మరణాన్ని కలిగించే లేదా గాయ పరచడానికి బెదిరిస్తుంది లేదా (బి) అతని ప్రవర్తన ద్వారా అటువంటి వ్యక్తికి మరణ శిక్ష విధించ బడవచ్చు లేదా గాయపడవచ్చు అనే సహేతుకమైన భయాన్ని కలిగిస్తుంది. పైన పేర్కొన్న షరతులోని ఏదైనా భాగం, నెరవేరినట్లయితే, నేరానికి సంబంధించిన రెండవ షరతును పూర్తిచేయాలి. మూడవ షరతు "లేదా" అనే పదంతో మొదలవుతుంది, అంటే ప్రభుత్వం లేదా ఏదైనా విదేశీ రాష్ట్రాన్ని లేదా అంతర్జాతీయ అంతర్-ప్రభుత్వ సంస్థను లేదా ఏదైనా చర్య చేయమని లేదా చెల్లించకుండా ఉండమని లేదా మరే ఇతర వ్యక్తిని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి గాయం లేదా మరణాన్ని కలిగిస్తుంది. ఒక విమోచనక్రయధనం. మూడవ షరతు "ఏదైనా చర్య చేయమని లేదా విమోచనక్రయధనం చెల్లించమని ప్రభుత్వం లేదా ఏదైనా విదేశీ రాష్ట్రాన్ని బలవంతం చేయడానికి లేదా అలాంటి వ్యక్తికి హాని కలిగించడం లేదా మరణాన్ని కలిగించడం" అనే పదాలతో ప్రారంభమవుతుంది. నిబంధన 364-ఎలో “విమోచనక్రయధనం కోసం కిడ్నాప్ మొదలైనవి” అనే శీర్షిక ఉంది. విమోచనక్రయధనం కోసం ఒక వ్యక్తి చేసిన కిడ్నాప్ పూర్తిగా నిబంధన 364-ఎ పరిధిలోకి వస్తుంది.

13. మొదటి షరతు తర్వాత రెండవ షరతు "మరియు" అనే సంయోగంతో జత చేయ బడిందని మేము గమనించాము, ఆవిధంగా, ఎవరైనా ఒక వ్యక్తిని కిడ్నాప్ చేసినా లేదా అపహరించినా లేదా అటువంటి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత ఒక వ్యక్తిని నిర్బంధంలో ఉంచినా

మరియు అలాంటి వ్యక్తిని చంపేస్తానని లేదా గాయ పరుస్తానని బెదిరించాడు.

14. "మరియు" సంయోగం యొక్క ఉపయోగం దాని ప్రయోజనం మరియు వస్తువును కలిగి ఉంటుంది. నిబంధన 364-ఎ "లేదా" అనే పదాన్ని తొమ్మిది సార్లు ఉపయోగిస్తుంది మరియు మొత్తం విభాగం "మరియు" అనే ఒక సంయోగం మాత్రమే కలిగి ఉంటుంది, ఇది మొదటి మరియు రెండవ షరతుతో కలుస్తుంది. ఈ విధంగా, నిబంధన 364-ఎ కింద నేరాన్నికవర్ చేయడానికి , మొదటి షరతును నెరవేర్చడమే కాకుండా, రెండవ షరతు అంటే "మరియు అలాంటి వ్యక్తికి మరణాన్ని కలిగించే ప్రమాదం లేదా హాని కలిగించేలా బెదిరిస్తుంది" అని కూడా రుజువు చేయవలసి ఉంటుంది. "లేదా"

15. "మరియు" అనే పదం సంయోగం వలె ఉపయోగించ బడుతుంది. "లేదా" అనే పదం యొక్క ఉపయోగం స్పష్టంగా విలక్షణమైనది. రెండు పదాలు వేర్వేరు ప్రయోజనం మరియు వస్తువు కోసం ఉపయోగించ బడ్డాయి. చట్టం యొక్క వివరణ పై క్రాఫోర్డ్ అయితే "విభజన" మరియు "సంయోగాత్మక" పదాలను క్రిమినల్ చట్టానికి సంబంధించి కిందివిధంగా తెలియచేశారు:

"...ఒక క్రిమినల్ చట్టంలో సంయోగ పదాల కోసం అపసవ్యపదాలను భర్తీ చేయడానికి న్యాయస్థానం చాలా అయిష్టంగా ఉండాలి మరియు అలాంటి చర్య నిందితుడిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తే దానికి విరుద్ధంగా ఉంటుంది."

X X X

33. నిబంధన 364-ఎ యొక్క చట్టబద్ధమైన నిబంధనను మరియు పైన పేర్కొన్న కేసులలో ఈ న్యాయస్థానం నిర్దేశించిన చట్టాన్ని గమనించి నతర్వాత, నిబంధన 364 ఎ కింద నిందితుడిని దోషిగా నిర్ధారించడానికి అవసరమైన మూలాంశాలు ప్రాసిక్యూషన్ ద్వారా నిరూపించబడాలని మేము నిర్ధారించాము. అవి ఈ కింది విధంగా ఉన్నాయి:

(ఐ) ఏదైనా వ్యక్తిని కిడ్నాప్ చేయడం లేదా అపహరించడం లేదా అలాంటి కిడ్నాప్ లేదా అపహరణ తర్వాత ఒక వ్యక్తిని నిర్బంధంలో ఉంచడం; మరియు

(ఐఐ) అటువంటి వ్యక్తికి మరణం లేదా బాధ కలిగించేలా బెదిరించడం లేదా అతని ప్రవర్తన ద్వారా అలాంటి వ్యక్తికి మరణ శిక్ష విధించ బడవచ్చు లేదా గాయ పడవచ్చు లేదా అనే సహేతుకమైన భయాన్ని కలిగిస్తుంది;

(ఐఐఐ)ప్రభుత్వం లేదా ఏదైనా విదేశీ రాష్ట్రం లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ లేదా ఏదైనా ఇతర వ్యక్తిని ఏదైనా చర్య చేయమని లేదా

చేయకుండా ఉండమని లేదా విమోచనక్రయధనం చెల్లించమని బలవంతం చేయడానికి అటువంటి వ్యక్తికి గాయం లేదా మరణాన్ని కలిగిస్తుంది.

అందువలన, మొదటి షరతును నిరూపించిన తర్వాత, మొదటి షరతు తర్వాత, "మరియు" అనే పదం ఉపయోగించ బడినందున మరొక షరతును నెరవేర్చాలి. అందువల్ల, మొదటి షరతుతోపాటు షరతు (ఐఐ) లేదా (ఐఐఐ) నిరూపించబడాలి, విఫలమైతే నిబంధన 364- ప్రకారం ఏ నేరారోపణని నిలబెట్టుకోలేము."

ఈవిధంగా, **ఎస్ కె అహ్మద్** కేసులోని ఈ న్యాయస్థానం ఐపిసి యొక్క నిబంధన 364 ఎ కింద నేరారోపణను రద్దు చేసింది మరియు నిబంధన 363 కింద నేరారోపణగా సవరించ బడింది, ఈ క్రింది విధంగా గమనించడం ద్వారా అదనపు షరతులు నెరవేర్చ బడలేదు:

"**42.** రెండవ షరతు ఏర్పడినట్లు నిరూపించ బడలేదు, నిబంధన 364-ఎ ఐపిసి ప్రకారం అప్పీలుదారు యొక్క నేరారోపణ నిలకడగా లేదని అప్పీలుదారు కోసం న్యాయవాది పేర్కొన్న సారాంశాన్ని మేము కనుగొన్నాము. కాబట్టి, మేము నిబంధన 364-ఎ కింద అప్పీలు దారు యొక్క నేరారోపణను పక్కన పెట్టాము. అయితే, కిడ్నాప్‌కు సంబంధించి రికార్డుల్లో ఉన్న ఆధారాలను బట్టి నిందితులు బాధితురాలిని విమోచన కోసం కిడ్నాప్ చేసినట్లు రుజువైంది, విమోచన డిమాండ్ కూడా రుజువైంది. నిబంధన 364-ఎ ప్రకారం నేరం అయినప్పటికీ

సహేతుకమైన సందేహం లేకుండా రుజువు కాలేదుకానీ కిడ్నాప్ నేరం పూర్తిగా నిర్ధారించబడింది, దీని ప్రభావానికి సెషన్స్ న్యాయమూర్తి 19 మరియు 20 పేరాలలో ఒక నిర్దిష్ట నిర్ధారణను నమోదు చేశారు. కిడ్నాప్ నేరం రుజువు అయినందున, అప్పీలుదారు నిబంధన 363 కింద దోషిగా నిర్ధారించ బడతాడు. నిబంధన 363 శిక్షను అందిస్తుంది, ఇది ఏడేళ్ల వరకు పొడిగించ బడే కాలవ్యవధికి గాని వర్ణనతోకూడిన చెరసాల శిక్ష మరియు జరిమానా కూడా విధించబడుతుంది.

15. ఇప్పుడు, మేము ప్రస్తుత కేసుకు పై నిష్పత్తి యొక్క వర్తింపును మరియు పిడబ్ల్యు21 యొక్క నివేదికలలో వైరుధ్యాల గురించి అప్పీలుదారుల వాదనలు పరిశీలిస్తాము. ప్రకటనలు కీలకమైనవని మేము ఉత్తమ న్యాయస్థానంతో ఏకీభవిస్తున్నాము. కిడ్నాప్ కేసులలో సాధారణం వలె, దిగువ న్యాయస్థానంలు 'మరణానికి కారణమయ్యే లేదా గాయపరిచేముప్పు' యొక్క మూలకాన్ని నిరూపించడానికి లేదా అప్పీలుదారుల ప్రవర్తన సహేతుకమైన భయాన్ని కలిగిస్తుందో లేదో నిర్ధారించడానికి పిడబ్ల్యు21 యొక్క సాక్ష్యం పై ఏకవచనం ఉంచిందని మేము గమనించాము. అటువంటి వ్యక్తికి మరణశిక్ష విధించ బడవచ్చు లేదా గాయపరచ బడవచ్చు. మేము 18.02.2000 న పోలీసులకు ఇచ్చిన పిడబ్ల్యు21 వాంగ్మూలాన్ని పరిశీలించాము, అంటే, అతను ఇక్కడ అప్పీలుదారుల బందీ నుండి ఇంటికి తిరిగివచ్చిన రెండు రోజుల తర్వాత. అప్పీలు దారులు రాత్రి వేళల్లో అతడిని 'రివాల్వర్'తో బెదిరించారని, అది వారివద్ద ఉందని పేర్కొంటున్నట్లు వాంగ్మూలాలు నమోదు చేశాయి. కచ్చితమైన ప్రకటన ఏమిటంటే, "కళ్లకు ఒక

రుమాలు మరియు ఒక నల్లటి గుడ్డ కట్టి, వారి వద్ద రివాల్వర్ ఉందని, [అతను] ఏదైనా గొంతు ఎత్తితే చంపేస్తామని నాతో చెప్పారు." అయితే, తేది 15.04.2002 నాటి విచారణ న్యాయస్థానం ముందు నివేదించారు, ప్రారంభ నివేదిక తర్వాత దాదాపు రెండు సంవత్సరాల తర్వాత, మునుపటి నివేదికలో విస్మరించబడిన గణనీయమైన వివరాలను కలిగి ఉంది. పిడబ్ల్యు21 కారులో బలవంతంగా ఉంచి, గగ్గోలు పెట్టారని పేర్కొన్న తర్వాత, "లోపల ఉన్నవారు నన్ను కత్తి మరియు పిస్టల్‌తో బెదిరించారు మరియు చంపేస్తామని బెదిరించారు" అని పేర్కొంది. అందువల్ల, మూడు కీలకమైన మార్పులు గమనించవచ్చు: మొదటిది, ముప్పు యొక్క ఖచ్చితమైన సమయంలో మార్పు; రెండవది, చంపడానికి ముప్పు యొక్క డెలివరీ యొక్క విశిష్టత; మరియు మూడవది, బెదిరింపు వెనుక ఉద్దేశాన్ని విస్మరించడం అంటే పిడబ్ల్యు21 ఏడ్వకుండా నిరోధించడం. ఈ వివరాలు నిబంధన 364 ఎ కింద అభియోగం యొక్క ద్వితీయ మూలాంశాన్ని రుజువు చేయడానికి కీలకమైనవి మరియు ఈ నిబంధన కింద నేరాన్ని ఇంటికి తీసుకు రావడానికి ముఖ్యమైనవి, అవి అటువంటి వ్యక్తికి మరణ శిక్ష లేదా గాయ పరచబడవచ్చు అనే సహేతుకమైన భయానికి దారితీస్తుంది. ఈ మూలాంశం సహేతుకమైన సందేహానికి మించి నిరూపించ బడలేదని స్పష్టమైంది. కింది న్యాయస్థానంలు అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించేముందు ఈ సందేహాన్ని పూర్తిగా పరిష్కరించ లేదు. బెదిరింపు యొక్క మూలాంకాన్ని రుజువు చేయడానికి, బాధితుడ్ని భయపెట్టడం, అతనిని మౌనంగా ఉంచడంకోసం, సరిపోదు. గరిష్టంగా మరణశిక్ష మరియు కనిష్ట జీవిత ఖైదు విధించే శిక్ష అంతతక్కువ సాక్ష్యాధార పరిమితిని

కలిగిఉంటే, 363, 364 మరియు 364 ఎ కింద అపహరణకు పాల్పడే శిక్షల మధ్య వ్యత్యాసం అర్థరహితంగా మారుతుంది.

16. ప్రత్యేకించి, ***మల్లేషి వర్సెస్ కర్నాటక రాష్ట్రం, (2004) 8 ఎస్ సిసి 95 ("మల్లేషి")*** కేసులో ఉత్తమ న్యాయస్థానం పూర్వాపరాలను సరిగ్గా వర్తింప జేయలేదని మేము గమనించాము. ఒక పెద్ద బాలుడి కిడ్నాప్‌కు సంబంధించిన ఈ కేసులోని వాస్తవాలు, నిబంధన 364 ఎ కింద నేరాన్ని ఇంటికి తీసుకురావడానికి విమోచనక్రయధనం కోసం డిమాండ్ చేయాల్సిన కక్షిదారు చుట్టూ తిరిగింది. ***ఎస్‌కె అహ్మద్*** కేసులో **మల్లేషి** కేసును విమోచన క్రయధనం కోసం డిమాండు చేయడం గమనించబడింది, వాస్తవానికి అపహరణకు గురైన వ్యక్తికి డిమాండ్ చేశామని మరియు అదే డిమాండ్ చేసిన తర్వాత నిందితుడిని అరెస్టు చేసినందున మరొకరికి తెలియ జేయలేము. నిబంధన 364 ఎ యొక్క షరతుల ప్రభావాన్నితీసివేయండి. ఈ న్యాయస్థానంలో ***ఎస్‌కె అహ్మద్*** స్పష్టంచేసిన ప్రకారం, ***మల్లేషి***కేవలం విమోచన క్రయధనంతో సంబంధం కలిగి ఉన్నాడు మరియు నిబంధన 364 ఎ కింద నేరం యొక్క ఇతర అంశాల పూర్తిచేసే విధానాన్ని విచారించే కేసులకు దానినిష్పత్తి ఎటువంటి సహాయంచేయదు.

17. ప్రస్తుత కేసు వాస్తవాలలో, ఐపిసిలోని నిబంధన 364 ఎ ప్రకారం అప్పీలుదారుల నేరారోపణలు సమర్థనీయం కాదని అప్పీలుదారుల తరపు న్యాయవాది శ్రీ గౌరవ్‌అగర్వాల్ సమర్పించడాన్ని మేము అంగీకరిస్తున్నాము.

18. ***జస్విందర్ సాయినీ వర్సెస్ రాష్ట్రం (ఢిల్లీ ప్రభుత్వం యొక్క ఎన్‌సిటి) (2013) 7 ఎస్ సిసి 256,*** కేసు పేరా 11 లో పునరుద్ఘాటించినట్లుగా, నిందితులకు హాని కలిగించకుండా 'సి అర్ పిసి నిబంధన 216 కింద అభియోగాన్ని మార్చడానికి ఈన్యాయస్థానంకు విస్తృత అధికారం ఉంది; ***సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వర్సెస్ కరీముల్లాఒసాన్ ఖాన్ (2014) 11 ఎస్ సిసి 538, పేరా నంబరు 17 మరియు 18. డా. నల్లపరెడ్డి శ్రీధర్ రెడ్డి వర్సెస్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (2020) 12 ఎస్ సిసి 467***, పేరా నంబరు 21 లో ఈ న్యాయస్థానం యొక్క కింది పరిశీలనలు కూడా బోధనాత్మకమైనవి:

> "21. పై పూర్వపరాలు నుండి, నిబంధన 216 అని స్పష్టమవుతుంది ఏదైనా అభియోగంని మార్చడానికి లేదా అప్రమత్తం చేయడానికి న్యాయస్థానంకు ప్రత్యేకమైన మరియు విస్తృత అధికారాన్ని అందిస్తుంది. ఉప-విభాగం (1)లో "తీర్పు ఏసమయంలోనైనా ఉచ్ఛరించే ముందు" అనే పదాలను ఉపయోగించడం సాక్ష్యం, వాదనలు మరియు తీర్పును రిజర్వ్ చేసినతర్వాత కూడా అభియోగాలను మార్చడం లేదా జోడించడం వంటి అధికారాలను ఉపయోగించుకునే అధికారాన్ని న్యాయస్థానంకు అందిస్తుంది. అభియోగంని రూపొందించడంలో న్యాయస్థానం యొక్క అభిప్రాయం ప్రకారం ఒక తప్పిదం జరిగినట్లయితే లేదా నమోదు చేయబడిన మెటీరియల్‌ని ప్రాథమికంగా పరిశీలించి నప్పుడు, అది న్యాయస్థానంకు ఊహాజనిత అభిప్రాయాన్ని ఏర్పరచడానికి దారి తీస్తుంది. ఆరోపించిన నేరాన్ని ఏర్పరిచే వాస్తవపదార్థాల

ఉనికి. అభియోగంని జోడించడం లేదా మార్చడం పై నిర్ణయం తీసుకునేటప్పు డున్యాయస్థానం ఆమోదించాల్సిన పరీక్ష ఏమిటంటే, రికార్డు చేయబడిన మెటీరియల్‌కు ఆరోపించిన నేరానికి సంబంధించిన అంశాలతో నేరుగా అనుసందానం లేదా అనుబంధం ఉండాలి. ఒక అభియోగాన్ని జోడించడం కేవలం అదనపు అభియోగాలు విచారణను ప్రారంభిస్తుంది, ఆ తర్వాత, సాక్ష్యాధారాల ఆధారంగా, అదనపు ఆరోపణలకు నిందితుడికి శిక్ష విధించ బడుతుందా లేదా అనేది నిర్ణయించ బడుతుంది. న్యాయస్థానం తన అధికారాలను అమలు చేయాలి అదనపు ఆరోపణలకు నిందితుడికి శిక్ష పడవచ్చో లేదో నిర్ణయించాల్సి ఉంది. న్యాయస్థానం తన అధికారాలను అమలు చేయాలి నిబంధన 216 న్యాయ బద్ధంగా మరియు నిందితుడికి ఎటువంటి పక్షపాతం కలిగించ కుండా మరియు న్యాయమైనవిచారణకు అనుమతించ బడుతుందని నిర్ధారించుకోండి. అభియోగాలను జోడించడం లేదా మార్చడం ద్వారా నిందితులకు కలిగే దురభిప్రాయం మాత్రమే న్యాయస్థానం అధికారంపైఉన్న పరిమితి. ఉప-విభాగం (4) తదనుగుణంగా పక్షపాతానికి కారణమయ్యే న్యాయస్థానంలు అనుసరించాల్సిన విధానాన్నినిర్దేశిస్తుంది.

కాబట్టి, మేము అప్పీళ్లను పాక్షికంగా అనుమతిస్తాము మరియు ఐపిసి యొక్క నిబంధ 364 ఎ కింద నేరారోపణను పక్కన పెడతాము.

అనుభవంతులైన విచారణ న్యాయస్థానం మరియు ఉత్తమ న్యాయస్థానం తీర్పులు పై మేరకు సవరించ బడ్డాయి. అప్పీలుదారులు ఇప్పుడు ఐపిసి యొక్క నిబంధన 363 కింద నేరం చేసిన దోషులుగా నిర్ధారించబడ్డారు, అంటే, కిడ్నాప్ చేసినందుకు ఏడేళ్ల చరసాల శిక్ష మరియు రూ.2000/- జరిమానా విదించబడింది. అప్పీలుదారులు ఏడేళ్లకు పైగా చరసాల శిక్షను పూర్తి చేసి, రూ.2000/- జరిమానా చెల్లించి నట్లయితే, వారు బెయిల్‌పై లేక పోతె, మేము అప్పీలుదారులను వెంటనే విడుదల చేయమని ఆదేశిస్తాము; లేని పక్షంలో, అప్పీలుదారులు నాలుగు వారాల వ్యవధిలో లొంగిపోయి, మిగిలిన శిక్షను అనుభవిస్తారు.

న్యాయమూర్తి.

(సంజయ్ కిషన్ కౌల్)

న్యాయమూర్తి.

(బి.వి.

నాగరత్న)

న్యూ ఢిల్లీ;

1 మార్చి, 2023.